Nayi Disha
inform · connect · empower

# మనం మాట్లాడుకుందాం



## మీ పాప/బాబు మాట్లాడడానికి మరియు సంభాషించడానికి సహాయపడే చిట్కాలు

Co developed by
**Dr. Ajay Sharma** MRCP FRCPCH (UK) and **Nayi Disha Resource Centre**

# మనం మాట్లాడుకుందాం

మీ పాప/బాబు  మాట్లాడడానికి మరియు సంభాషించడానికి సహాయపడే చిట్కాలు

Co developed by

**Dr. Ajay Sharma MRCP FRCPCH (UK) and**
**Nayi Disha Resource Centre**

నయీ దిశ రిసోర్స్ సెంటర్
ఒక  ఆన్ లైన్ సమాచార  వనరుల వేదిక
నయీ దిశ రిసోర్స్ సెంటర్ పిల్లల అభివృద్ధిని ప్రోత్సహిస్తూ మరియు మానసిక, అభివృద్ధి వైకల్యాలను కలిగి ఉన్న వ్యక్తుల కుటుంబాలకు మద్దతు ఇస్తున్న ఒక  ఆన్ లైన్ సమాచార వేదిక.

మీ సూచనలు లేదా సందేహాలను మాకు వ్రాయడానికి సంకోచించకండి.

**contactus@nayi-disha.org**

గమనిక:  ఈ బుక్ లెట్ లో చేర్చబడిన  చిట్కాలు పిల్లలందరికీ వారి భాష మరియు సంభాషించే నైపుణ్యాలను మెరుగుపరచడానికి మరియు వారి అభ్యాసానికి, దీర్ఘకాలిక  ప్రయోజనాలను సృష్టించడానికి మరియు వారి సాంఘికీకరణ నైపుణ్యాల అభివృద్ధికి సహాయ పడతాయి.



# విషయ సూచిక

01. ఎప్పుడు మాట్లాడాలి?

02. పిల్లవాడితో మాట్లాడటం కోసం సహాయపడే చిట్కాలు

03. మాట్లాడే వయసు : పుట్టిన నాటి నుండి మూడు నెలల వరకు

04. మాట్లాడుట కోసం చిట్కాలు: 3 - 6 నెలలు

05. మాట్లాడుట కోసం చిట్కాలు: 6 - 9 నెలలు

06. మాట్లాడుట కోసం చిట్కాలు : 9 - 12 నెలలు

07. మాట్లాడుట కోసం చిట్కాలు : 12 - 18 నెలలు

09. మాట్లాడుట కోసం చిట్కాలు : 18 - 24 నెలలు

10. మాట్లాడుట కోసం చిట్కాలు : 2 - 2.5 సం.

11. మాట్లాడుట కోసం చిట్కాలు : 2.5 - 3 సం.

12. మాట్లాడుట కోసం చిట్కాలు : 3 - 4 సం. మరియు తరువాత

 Copyright 2020

## మీ  పిల్లలతో  మాట్లాడటం వలన...

- వారు మాట్లాడటానికి సహాయం చేస్తుంది
- మీ పిల్లవాడిని  తెలివైనవాడుగా చేస్తుంది. మీ బాబు ఆలోచనలను ఉత్తేజపరిచి మరియు అనుసంధానాన్ని బలపరచడం ద్వారా  నేర్చుకోవడం సాధ్యమయ్యేలా చేస్తుంది.
- సామాజిక నైపుణ్యాలు మరియు మిగిలిన వారితో  మంచి సంబంధాలు అభివృద్ధి చెందేలా చేస్తుంది.
- చదవడంలో సహాయం చేస్తుంది. భాషా నైపుణ్యాలు పఠనానికి పునాదులు అవుతాయి.



 Copyright 2020

# పిల్లవాడితో మాట్లాడటానికి కొన్ని చిట్కాలు



**సమయం:**

- ఏ సమయంలోనైనా - ఎప్పుడైనా అవకాశం వచ్చినప్పుడు మాట్లాడుతూ ఉండండి.
- ప్రత్యేక సమయం - ప్రతిరోజు 20 - 30 నిమిషాలు ఏవైనా సరదా పనులు చేయడానికి కేటాయించండి. ఉదా: పాడడం, ఆడడం లేదా పుస్తకాలు చదవడం మొదలైనవి.
- వారి గది ప్రశాంతంగా ఉండేలా చూడండి: టీవీ/ వీడియోలు స్విచ్ ఆఫ్ చేయండి. ఇంకా ఆకర్షణీయంగా ఉండే వాటిని తీసేయండి.

**దృష్టి పెట్టడం:**

- మీ పిల్లవాడితో ఉత్సాహంగా మాట్లాడుతూ వారిలో ఆసక్తిని కలిగించండి.
- మీ పిల్లవాడు రకరకాల ధ్వనులు వినగలిగేలా ప్రోత్సహించండి. మీరు చేసే శబ్దాల ద్వారా వారు మిమ్మల్ని / మీ చేతిలో ఉండే వస్తువు/బొమ్మ/ చిత్రాలను గాని చూడగలిగేలా చేయండి.





**వినడం:**

- మీ బాబు/ పాప చెప్పేది వినేటప్పుడు వారి వైపు చూడండి. వారు మాట్లాడడం పూర్తయ్యేవరకు వారి మాటలకు తల ఊపుతూ, ముఖ కవళికలను మారుస్తూ మీ స్పందనను తెలియజేయండి.

**స్పందించుట(responding):**

- శిశువులు చేసే చిన్న ధ్వనులను అనుకరించండి.
- సందర్భానికి తగినట్లు చేసే వారి స్పందనను గుర్తించండి. ఉదా: వాళ్ళు 'పాలు' అనగానే, మీరు వెంటనే "నీకు పాలు కావాలా? "నీకు పాలు అంటే ఇష్టమా!" అని అడగండి.
- వారి పదజాలాన్ని పెంచడానికి ఇంకా ఎక్కువ పదాలను వాడండి. ఉదా: 'నీకు పాలు కావాలా లేదా మంచినీళ్లు కావాలా?'





**ప్రోత్సహించడం, సరిదిద్దడం కాదు:**

- మీ పిల్లవాడు ఒక పదాన్ని/ వాక్యాన్ని తప్పుగా వాడకూడని సమయంలో వాడితే, దాన్ని సరిదిద్దుకోమని ఒత్తిడి తీసుకు రావద్దు. వారికి నమ్మకం కలిగేలా ఆసక్తితో సరైన పదాన్ని వాడడం నేర్పండి.
- చిన్నపిల్లల్లో భాష నేర్చుకునే సమయంలో వినికిడి నైపుణ్యాలు అభివృద్ధి చెందడం, మీ ప్రశ్నల మరియు ఆదేశాల జోక్యం అవసరం అవవచ్చును.

 Copyright 2020

# మాట్లాడుట కోసం చిట్కాలు
## పుట్టిన నాటి నుండి మూడు నెలల వరకు



- మీ ముఖానికి దగ్గరగా బేబిని పట్టుకోండి.
- మీ బేబితో మాట్లాడండి.
    - ప్రత్యేకమైన పద్ధతిలో.. ఉదా: పాట పాడుతూ
    - నెమ్మదిగా
- మధ్యలో కొద్ది కొద్దిగా విరామం ఇస్తూ
- చెప్పిన పదాలనే మళ్లీ మళ్లీ వాడుతూ, ఉదా: నా బేబీ, లవ్లీ బేబీ, గుడ్ బేబీ, ఒక వేలు, రెండు వేళ్ళు.
- మాట్లాడుతున్నప్పుడు హావభావాలను చూపించండి.
- బేబీ ముఖాన్ని చూస్తూ మాట్లాడండి
- నవ్వుతూనే ఉండండి మరియు వారి దృష్టి మళ్లించడానికి ముఖ కవళికలను మార్చండి.
- 6 - 8 వారాల నుండి మీ బేబి మీతో మాట్లాడేలా చేయండి.
- నవ్వుతూ మరియు మీరు మాట్లాడేటప్పుడు మీ గొంతుని బేబి గుర్తుపట్టి స్పందిస్తుందో లేదో గమనించండి.
- ఏదైనా కదలికను వ్యక్తపరచడానికి/ శబ్దం చేయడానికి పదాలను/ భావ ప్రకటనలను చేయండి.
- మీ బేబి చేసే శబ్దాలను అనుకరించండి/ మళ్లీ మళ్లీ వాటిని ఉపయోగించండి.

### మాట్లాడటానికి వాడే సాధనాలు:

- చిన్న గంటలు & గిలక్కాయలు
- శుభ్రమైన రంగుల బట్ట ముక్కలు
- వేలాడే రంగురంగుల వస్తువులతో కదిలే సాధనాలు

 Copyright 2020

# మాట్లాడుట కోసం చిట్కాలు
# 3 - 6 నెలలు

**మాట్లాడటానికి వాడే సాధనాలు:**

- బొమ్మల పుస్తకాలు
- రంగురంగుల బొమ్మలు, వస్తువులతో ఉన్న చిన్న పుస్తకాలు. ఉదా: కప్ప, బంతి, పండ్లు, మనుషులు.

**పుట్టిన నాటి నుండి మూడు నెలల వరకు వాడిన చిట్కాలతో పాటు. దిగువ ఇచ్చిన చిట్కాలను కూడా వాడండి**

- మీరు ఏం చేస్తున్నది లేదా మీ పిల్లవాడు ఏం చేస్తున్నది వారితో మాట్లాడుతూ చెప్పండి లేదా వాళ్ళని చూస్తూ, ఉదా: 'నీకు ఆకలిగా ఉందా?' 'నీవు ఏం  చూస్తున్నావు?' మొదలైనవి.
- మీ మాటలను/ వాక్యాలను  వీలైనంత  సులభంగా మరియు చిన్నవిగా  ఉండేలా  చూడండి.
- మీరు పుస్తకం చదువుతున్నప్పుడు వారిని కూడా మీతో చేర్చుకోండి. పుస్తకంలో ఉన్న చిత్రాలను శబ్దాల ద్వారా మరియు చర్యల ద్వారా వివరించండి.




Copyright 2020

# మాట్లాడుట కోసం చిట్కాలు
# 6 - 9 నెలలు

## మాట్లాడటానికి వాడే సాధనాలు:

- బొమ్మలు.. వేటినైతే పిల్లలు తోయగలరో, నొక్కితే పైకి లేచేవి(pop up), తిరిగేవి, కొడితే శబ్దాన్ని ఇచ్చేవి మొదలైనవి.
- గిలక్కాయలు, బంతులు, బ్లాక్స్, మూతలు మరియు పెట్టెలు.
- రంగురంగుల వస్తువులతో ఉన్న చిన్న పుస్తకాలు. ఉదా: కప్, బంతి, పండ్లు, మనుషులు, జంతువులు.
- నలిపేసిన చిన్న చిన్న కాగితపు ముక్కలు.( వాటిని నోట్లో వేసుకొనే ప్రమాదముంది. జాగ్రత్తగా ఉండండి)

- **పాట పాడేటప్పుడు వాటికి తగ్గ కదలికలతో చిన్న పాటలు వాడండి.**
    - **'దోబూచులాట' మొదలైనవి ఆడటం ద్వారా వారిలో సంభాషించడానికి మరియు దృష్టి పెట్టడానికి కావలసిన నైపుణ్యాలను ప్రోత్సహించండి.**
- **పాటలను చర్యలతో(actions) కలపండి. ఉదా: చప్పట్లు కొట్టడం, చక్రాలని తిప్పడం, తినడం, త్రాగడం, 'బై' చెప్పడం మొదలైనవి.**
- **అనుకరించుట: మీ బేబి చేసే ధ్వనులను మీరు కూడా చేయండి.**
- **మధ్య మధ్యలో ఆగుతూ మీ బేబి స్పందించే వరకు సమయం ఇవ్వండి.**
- **మీ బేబి చర్యలను ఉదా: తాకడం, బాదడం, ఇవ్వడం మొదలైన వాటిని వివరించండి.**
- **వారి చూపులను (ధ్యాసను) పంచుకోండి.**
    - బేబి చూసే వస్తువును మీరు చూస్తూ దాని పేరు చెప్పండి.
    - ఆసక్తిగా ఉన్న వాటిని వేలుపెట్టి
    - ఆ వస్తువుని బేబి చూస్తున్నప్పుడు దాని గురించి వివరించండి.




Copyright 2020

# మాట్లాడటానికి చిట్కాలు
# 9 - 12 నెలలు

## మాట్లాడడానికి వాడే సాధనాలు:

- బొమ్మలు: వేటినైతే పిల్లలు తోయగలరో, నొక్కగలరో, బాదగలరో, శబ్దాలు చేయగలరో మొదలైనవి.
- మెత్తవి.. ఉదా: బొమ్మలు, జంతువులు.
- ఆడుకునే వంటసామాన్లు: టీ సెట్, కప్, ప్లేట్, స్పూన్
- రంగురంగుల వస్తువుల చిత్రాలు ఉన్న చిన్న పుస్తకాలు. ఉదా: కప్పు, బంతి, పండ్లు, మనుషులు, జంతువులు.
- క్రేయాన్స్, పెన్సిల్ పేపర్.( వాటిని వాడేటప్పుడు జాగ్రత్తగా గమనించండి)
- ఖాళీ అట్టపెట్టెలు.

**12 నెలల లోపు వారికి ఉపయోగించే చిట్కాలతో పాటు క్రింద ఇచ్చిన చిట్కాలను కూడా వాడండి.**

- **సులభమైన చిన్న వాక్యాలను వాడండి. ఉదా: ఇది ఒక బంతి.**
- **వాక్యాలు పలికేటప్పుడు మధ్య మధ్యలో సమయం తీసుకోండి.**
- **వారికి అర్థం అవ్వడానికి మరియు దృష్టి మరల్చడానికి చిన్న చిన్న సైగలు లేదా చర్యలు చేయండి.**



# మాట్లాడటానికి చిట్కాలు
# 12 - 18 నెలలు

## మాట్లాడటానికి వాడే సాధనాలు:

- బొమ్మలు.. వేటినైతే పిల్లలు తోయగలరో, నొక్కగలరో, లాగగలరో..
- బేబీ వాకర్, ట్రక్, తాడు/ దారంతో కట్టి ఉన్న బొమ్మలు.
- ఆకారం కలిగి ఉన్న వస్తువులు(sorters ): పజిల్స్, పోస్ట్ ఇన్ టాయ్స్.
- మెత్తనివి. ఉదా: బొమ్మలు, జంతువులు
- ఆడుకునే వంటసామాన్లు: టీ సెట్, కప్, ప్లేట్, స్పూన్, బొమ్మ టెలిఫోన్, కారు, విమానం, రైలు.

- పిల్లవాడితో పాటు నర్సరీ రైమ్స్( చిన్నపిల్లల పాటలు),యాక్షన్ సాంగ్స్ పాడండి.
- మీరు చేస్తున్న పని గురించి మాట్లాడండి. అంటే 'అమ్మ నీకు షూస్ వేస్తోంది' అని. ఇది వారి చుట్టూ ఉన్న ప్రపంచంతో కలవడానికి సహాయపడుతుంది.
- మీరు వాడే వాక్యాలు వీలైనంత చిన్నగా సులభంగా ఉండేలా చూడండి. మాట్లాడేటప్పుడు నిదానంగా వినపడేలా మాట్లాడండి.
- శబ్దాలు చేసే వస్తువులను/ బొమ్మలను వాడండి. అవి వారి దృష్టి మరల్చడానికి సహాయం చేస్తాయి.



 Copyright 2020

# మాట్లాడటానికి చిట్కాలు
# 12 -18 నెలలు

- **ఆటలలో పిల్లవాడినే ఆడించమనండి.**
  - మీ పిల్లవాడు దేనినైనా చూపిస్తుంటే వారికి అది ఏంటో చెప్పండి.
  - వారు ఆ వస్తువు పేరును చెప్పడానికి ప్రయత్నిస్తుంటే మీరు దాన్ని తిరిగి చెప్పండి.

- **మీ పిల్లవాడు చూసే వస్తువుల పేర్లను చెప్పండి.**
  - అవి ఏవైనా కావచ్చు.. బొమ్మలు, బట్టలు, శరీరంలోని భాగాలు లేదా ఇంట్లో వాడే వస్తువులు.
  - చిత్రాల పేర్లు ఎక్కువగా చెప్పండి. వారిని అడగొద్దు.
  - చెప్పిన పదాలనే మళ్లీ మళ్లీ వాడండి. అలా చెప్పిన పదాలు వాళ్ళు గుర్తు పెట్టుకోవడానికి, మాట్లాడేటప్పుడు తిరిగి వాడడానికి సహాయం చేస్తాయి.

- **వారు మాట్లాడే పద్ధతిని సరిచేసే వాక్యాలను వాడొద్దు. వాటికి బదులుగా పిల్లలకు జవాబులు ఇచ్చేటప్పుడు సరైన పదాలను ఉపయోగించండి.**




## మాట్లాడటానికి వాడే సాధనాలు:

- రంగురంగుల వస్తువుల చిత్రాలు ఉన్న చిన్న పుస్తకాలు. ఉదా: కప్ప, బంతి, పండ్లు, మనుషులు, జంతువులు, పాప్ అప్ బుక్స్.
- మెత్తనివి. ఉదా: బొమ్మలు, జంతువులు.
- ఆడుకునే వంటసామాన్లు: టీ సెట్, కప్, ప్లేట్( ఇవి పగలకుండా ఉండేవి వాడండి), స్పూన్, బొమ్మ టెలిఫోన్, కారు, విమానం, రైలు.


Copyright 2020

# మాట్లాడటానికి చిట్కాలు
# 18 - 24 నెలలు

## మాట్లాడటానికి వాడే సాధనాలు:

- వివిధ పరిమాణాలలో(sizes ) డబ్బాలు, సీసాలు, నీటితో లేదా ఇసుకతో నింపినవి మరియు ఖాళీగా ఉన్నవి.
- ప్లే డో , ఆడుకునే వంటసామాన్లు: టీ సెట్, కప్, ప్లేట్, స్పూన్
- ఆకారంతో ఉన్న వస్తువులు: పజిల్స్, పోస్ట్ ఇన్ టాయ్స్
- రంగులతో జతచేయడం: బ్లాక్స్ లేదా రంగుల కాగితపు ముక్కలు
- రంగురంగుల వస్తువులు మరియు పనులతో ఉన్న చిత్రాల పుస్తకాలు. ఉదా: తినడం, నిద్రపోవడం, పరిగెత్తడం, బంతితో ఆడడం, పండ్లు, మనుషులు, జంతువులు.
- క్రేయాన్స్, పెన్సిల్ పేపర్

**12 - 18 నెలల పిల్లల కోసం వాడే చిట్కాలతో పాటు కింద ఇచ్చిన చిట్కాలను కూడా వాడండి.**

- మీ పిల్లవాడితో మాట్లాడేటప్పుడు కొత్త పదాలతో పాటు వాడిన పదాలను తిరిగి చెబుతూ ఉండండి.
- మీరు వాడే వాక్యాలు చిన్నవిగా అంటే 2 నుంచి 5 పదాలతో మాత్రమే ఉండేలా చూడండి. ఉదా: "బాబు ఆపిల్ తింటున్నాడు".
- మీ పిల్లవాడు చెప్పాలనుకున్నది చెప్పలేకపోతున్నాడు అని మీకు అనిపించినప్పుడు, సైగలు / పదాల ద్వారా వారు చెప్పాలనుకున్న విషయాన్ని వివరించండి. ఉదా: "అవును, ఇప్పుడు బాబు పరిగెడుతున్నాడు".
- మీ పిల్లవాడు చెప్పిన విషయాన్ని గురించి మరింత ఎక్కువగా తెలుసుకోవడానికి, కొత్త పనిని మొదలు పెట్టే ముందుగానే ప్రశ్నలు అడగండి. అంతేగాని వారిని పరీక్షించడానికి ప్రశ్నలు అడగవద్దు. ఇది వారి చుట్టూ ఉన్న ప్రపంచంతో పదాలను అను సంధించడానికి సహాయపడుతుంది.
- పుస్తకాలను వారితో పాటు కలిసి చదవండి. అంటే వారికి కథ చెబుతున్నట్లుగా చదవండి. అంతేగాని బోధిస్తున్నట్లుగా చెప్పద్దు.



 Copyright 2020

# మాట్లాడటానికి చిట్కాలు
# 2 - 2.5 సం..

- మీ పిల్లల దృష్టిని పంచుకోండి. ఇప్పుడు మీ పిల్లవాడు విషయాన్ని వివరించగలడు. మరియు మీరు వారితో చేరి ఆసక్తి కలిగించే విషయాల గురించి మాట్లాడవచ్చు. ఉదా:

    మీరు: ఈరోజు నీవు మీ అమ్మ కోసం టీ తయారు చేస్తున్నావా?
    బాబు: అవును. మీకు కూడా కావాలా? నా దగ్గర బిస్కెట్స్ కూడా ఉన్నాయి.
    మీరు: ఈరోజు నీవు ఏమి గీస్తున్నావు? అది సెమలా?
    బాబు: అవును. అది పొడవైన తోకతో పాటు నీలం మరియు ఆకుపచ్చ ఈకలు కలిగి ఉంది.
    మీరు: ఈరోజు మనం దాన్ని పార్కులో చూద్దామా?

- పిల్లలతో ఏమి చేయాలో చెప్పకుండా ఆట సామగ్రిని కొత్తగా మరియు సరదాగా ఉపయోగించండి. అమర్యాదగా ఉండకుండా పిల్లలకి ఆదర్శంగా ఉండండి.

- పిల్లలతో మాట్లాడేటప్పుడు మీ గొంతును చక్కగా మరియు ఉల్లాసంగా ఉంచండి.

- మాటలను, పదాలను మళ్లీ మళ్లీ వాడండి.

- పిల్లవాడు చెప్పిన విషయాన్ని కొంచెం పొడిగించండి.

    బాబు: నాన్న వెళ్ళిపోయారు
    మీరు: నాన్న షాపుకి వెళ్ళాడు. అతను నీ కోసం కొన్ని బొమ్మలు తెస్తాడు
    బాబు: డాలీ జుట్టు
    మీరు: డాలీ జుట్టు దువ్వు

- తోలు బొమ్మలు మరియు చిత్రాలను వాడండి. అవి పిల్లల కథలు వినడానికి సహాయం చేస్తాయి.
    - పదాలను మళ్లీ మళ్లీ చెప్పడం వల్ల అది పిల్లలు పదాలను అర్థం చేసుకోవడానికి మరియు గుర్తు తెచ్చుకోవడానికి సహాయం చేస్తాయి.

- పిల్లలు మాట్లాడేటప్పుడు తప్పు జరిగితే మీరు దాన్ని సరైన పద్ధతిలో తిరిగి చెప్పండి. పిల్లవాడిని సరిదిద్దడానికి ప్రయత్నించవద్దు. అది పిల్లవాడు ఆత్రుత పడేలా చేస్తుంది.



## మాట్లాడటానికి వాడే సాధనాలు:

- కాగితము, రంగులు, బ్రష్ లు, పెన్సిల్స్, ఫింగర్ పెయింట్స్.
- ప్లే డో, ఆడుకునే వంటసామాన్లు: టీ సెట్, కప్, ప్లేట్, స్పూన్, యాక్షన్ ఫిగర్స్ (స్నానం చేస్తున్నట్లు,ఆడుతు న్నట్లు కనిపించే చిత్రాలు) జంతువుల బొమ్మలు.
- ఆకారాలతో ఉన్న వస్తువులు: పజిల్స్, పోస్ట్ ఇన్ టాయ్స్.
- అట్టపెట్టెలు


Copyright 2020

# మాట్లాడటానికి చిట్కాలు 2.5 - 3 సం.

## మాట్లాడటానికి వాడే సాధనాలు:

- రంగు రంగుల చిత్రాలతో కూడి ఉన్న చిన్న పుస్తకాలు.
- పేజీలో కొన్ని వరుసలలో అచ్చయిన వాక్యాలు/ పదాలు కలిగిన చిన్న కథలు.
- ఇంట్లో చేసే రోజు వారి పనులను చూపించే ఆట వస్తువులు. ఉదా: వంట చేయడం, షాపింగ్, తోటపని, ప్రయాణం చేయడం, బస్, రైలు.

**2.5 సం. వయసుగల పిల్లలకి వాడే చిట్కాలతో పాటు క్రింద ఇచ్చిన చిట్కాలను కూడా వాడండి.**

- **పిల్లవాడు చెప్పే విషయం గురించి / చేసే పనికి సంబంధించి మాట్లాడండి. ఉదా:**

  బాబు: నా కొత్త కారుని చూడు.
  మీరు: ఎంత బాగుందో! నీలం రంగులో ఉండి మెరుస్తోంది. దీన్ని
  ఈ రోజు పార్క్ కి తీసుకు వెళ్దామా?
  బాబు: చూడు.. కుక్క.
  మీరు: అవును. నల్ల బొచ్చు కుక్క.
  బాబు: అది చాలా పెద్దగా ఉంది. నోట్లో బంతి కూడా ఉంది.
  మీరు: దానికి ఏం పేరు పెడదాం?

- రోల్ ప్లే (పాత్ర పోషణ)ను ప్రోత్సహించండి. మీరు, మీ పిల్లవాడు పాత్రలను పోషించడానికి అవకాశం ఉంటుంది. ఉదా: రోల్ ప్లే.. ఎలాంటివంటే అమ్మ/ నాన్న/ డాక్టర్ /పోలీస్ లేదా యాక్షన్ హీరో. ఇది వారి భాష మరియు సామాజిక నైపుణ్యాలను అభివృద్ధి చేయడానికి గొప్ప అవకాశాన్ని సృష్టిస్తుంది.




Copyright 2020

# మాట్లాడటానికి చిట్కాలు
# 3 - 4 సం. మరియు ఆ తరువాత

## మాట్లాడటానికి వాడే సాధనాలు:

- కాగితము, రంగులు, బ్రష్ లు, పెన్సిల్స్, ఫింగర్ పెయింట్.
- ప్లే డో, ఆడుకునే వంటసామాన్లు: టీ సెట్, కప్, ప్లేట్,స్పూన్, యాక్షన్ ఫిగర్ (పళ్లు తోమడం, స్నానం చేయడం మొదలైనవి) జంతువుల బొమ్మలు.
- పేజీలో కొన్ని వరుసలలో వచ్చిన వాక్యాలు/ పదాలు కలిగివున్న చిట్టి కథలు మరియు రంగు రంగుల చిత్రాలతో ఉన్న చిన్న పుస్తకాలు.

- **మీ పిల్లవాడితో మంచిగా మాట్లాడటం మొదలు పెట్టడానికి ఈ వయసు చాలా మంచిది.**
    - పిల్లవాడితో మంచిగా మాట్లాడించడానికి వాళ్లకు ఆసక్తి ఉన్న విషయంతో గాని లేదా వాళ్ళు చేసిన పనికి సంబంధించిన విషయంతో కానీ మొదలు పెట్టండి.
    - ఏం జరిగిందన్న విషయం గురించి మాట్లాడండి.
    - పిల్లవాడు చెప్పిన విషయాన్ని పొడిగించండి.

**ఉదాహరణ:**

బాబు: ఈరోజు మేం స్కూల్లో పక్షిగూడు కట్టాము.

మీరు: మీరు కట్టారా? అది ఎంత పెద్దది?

బాబు: అది నా చేయి కన్న పెద్దగా బ్రౌన్ రంగులో ఉంది.

మీరు: అయితే ఒక చిన్న పక్షి అందులో కూర్చో గలదు. మీరు దాన్ని పక్షి స్నేహితుల కోసం బయట తోటలో పెట్టారా?

బాబు: అవును. దాని లోపల కొంత ధాన్యం కూడా పెట్టాను.

మీరు: చాలా మంచిది. అవి మీ పక్షిగూడుకి వచ్చినప్పుడు వాటిని చక్కగా తింటాయి.... ఇలా అడుగుతూ ఉండాలి.

- **పిల్లవాడిని నటనలో చేర్చండి. వాళ్ళనే నటించమనండి. వాళ్లని ప్రశ్నలు అడిగే కన్నా ఏం చేస్తున్నారు, ఏం మాట్లాడుతున్నారు, అన్న విషయాల గురించి మాట్లాడండి.**
- **పాత్రలను అటూ ఇటూ మార్చి చేయిస్తే అది వాళ్లకు సరదాగా ఉంటుంది. వాళ్ళని అమ్మ లేదా టీచర్ లాగా నటించమని చెప్పండి. ఇది వాళ్ళకి కొత్త విషయాలను తెలుసుకోవడానికి సహాయం చేస్తుంది.**




Copyright 2020

# మాట్లాడటానికి చిట్కాలు
# 3 - 4 సం మరియు తరువాత

## మాట్లాడటానికి వాడే సాధనాలు:

- ఇంటి పనులకు సంబంధించిన ఆట వస్తువులు: ఉదా: వంట, షాపింగ్, తోటపని, ప్రయాణం,బస్, రైలు.
- సులభంగా ఆడుకునే బోర్డ్ గేమ్ ఉదా: వైకుంఠపాళి(snakes and ladder)
- చిత్రాలతో ఉన్న కార్డ్స్ (అట్ట ముక్కలు).

- **ఆడుతూ మాట్లాడండి**
    - వరుసలో ఉన్న రంగురంగుల ఇటుకలు లేదా ఆకారాలు.
    - అంకెలు మరియు వారంలో ఉన్న రోజులు.
- **బోర్డ్ గేమ్స్ ఆడే సమయంలో ఒకరి తరువాత ఒకరు(turns) ఆడితే, అది వారికి భవిష్యత్తులో వినడానికి మరియు ఏకాగ్రత పెరగడానికి సహాయం చేస్తుంది.**

- **ప్రశ్నలకు మరియు సూచనలకు ఆలోచించి స్పందించడానికి పిల్లలకు సమయం పడుతుంది. పనిని పూర్తి చేస్తున్నప్పుడు మధ్యలో తగిన జవాబు ఇవ్వకుండా, వాక్యాలను పూర్తిచేయడానికి వారికి తగిన సమయం ఇవ్వండి.**

- **ప్రశ్నల ద్వారా వారు ఎక్కువగా మరియు వివరంగా చెప్పడాన్ని ప్రోత్సహించండి.**

**చేసే పనులకు సంబంధించిన ప్రశ్నలు:**
- నీవు ఏం తయారు చేస్తున్నావు? అది చూడటానికి చాలా బాగుంది. దాన్ని ఎలా చేశావు?

**జ్ఞాపకానికి సంబంధించిన ప్రశ్నలు:**
- నువ్వు మరియు నీ స్నేహితుడు ఈరోజు పార్కు దగ్గర ఏం చేశారు? పార్కులో స్లైడ్ మీద ఆడుతుంటే సరదాగా ఉందా?

**అనుభూతికి చెందిన ప్రశ్నలు:**
- అమ్మమ్మ / నానమ్మ ఊరు వెళ్లిపోయిందని నీకు బాధగా ఉందా?
- నువ్వు ఆమెను మర్చిపోలేక పోతున్నావా? తను కూడ నిన్ను మర్చిపోలేక పోతోంది. ఆవిడకి మనం ఫోన్ చేసి మాట్లాడుదామా?





Copyright 2020

# మీరు తనిఖీ చేయాలనుకోవచ్చు

మా వెబ్ సైట్ లో చూడగలిగే కొన్ని ఇతర వనరులు ఇక్కడ ఉన్నాయి

**www.nayi-disha.org**




**పిల్లల భాషా వికాసం మరియు దానిని ప్రోత్సహించే మార్గాలు**



**పిల్లల ఎదుగుదలలో అభివృద్ధి - దానికి సంబంధించిన ఆలస్యం**



**అభివృద్ధిలో ఆలస్యాన్ని ప్రారంభంలో పట్టుకోవడం - మీ శిశువైద్యుడిని అడగడానికి ప్రశ్నలు**

మీ సూచనలను లేదా సందేహాలను మాకు వ్రాయడానికి సంకోచించకండి.
**contactus@nayi -disha.org**


Copyright 2020



**బుక్ లెట్ లోని విషయాన్ని, నైపుణ్యంతో కూడిన సలహాలను ఇస్తూ మార్గనిర్దేశం చేసిన వారు:**

## Dr. Ajay Sharma

Neuro - Develpomental Pediatrician

**వీరు అభ్యాసకుల మరియు తల్లిదండ్రుల జ్ఞానం మరియు నైపుణ్యాలను పెంచడం పట్ల మక్కువ కలిగి ఉన్నారు. మరియు ఈ వెబ్ సైట్ ను నడుపుతున్నారు.**

www.enablenet.info

**బుక్ లెట్ ను నయీ దిశ సెంటర్ వారు తయారు చేశారు**

Nayi Disha
inform · connect · empower

**Disclaimer (నిరాకరణ)**

ఈ బుక్ లెట్ లో విషయాన్ని వైద్యుల సలహాగా పరిగణించకూడదు. కేవలం సమాచార ప్రయోజనం కోసం మాత్రమే పరిగణనలోకి తీసుకోవాలి.


Copyright 2020